# ఆకాశవాణి విజయవాడ కేంద్రం

## ప్రాంతీయ వార్తా విభాగం

## ప్రాంతీయ వార్తలు

**తేది : 07-07-2025** **సమయం : 1.20 గంటలు**

---

# ముఖ్యాంశాలు

1. **రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు క్వాంటమ్ వ్యాలీపై ఈరోజు సమీక్ష నిర్వహిస్తున్నారు.**
2. **రాష్ట్రంలో విద్యా వ్యవస్థను మరింత బలోపేతం చేసేలా చర్యలు తీసుకుంటున్నామని విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు.**
3. **నెల్లూరులోని బారాషహీద్ దర్గా స్వర్ణాల చెరువు వద్ద రొట్టెల పండుగ కొనసాగుతోంది.**
4. **జలజీవన్ మిషన్ కార్యక్రమంలో భాగంగా ఇంటింటికీ కుళాయిల సౌకర్యాన్ని ఏర్పాటు చేస్తున్నామని ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ తెలిపారు.**
5. **రాష్ట్రంలో మహిళల సంక్షేమానికి ప్రభుత్వం ప్రాధాన్యతనిస్తోందని విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవి కుమార్ పేర్కొన్నారు.**

==========================

రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు క్వాంటమ్ వ్యాలీపై ఈ రోజు సమీక్ష నిర్వహిస్తున్నారు. అమరావతిలోని రాష్ట్ర సచివాలయంలో జరుగుతున్న ఈ సమావేశంలో క్వాంటం కంప్యూటింగ్, సాంకేతికలపై సంబంధిత అధికారులతో చర్చిస్తున్నారు. అనంతరం రియల్ టైం గవర్నెన్స్ -ఆర్టీజిఎస్, వర్షాకాలం నీటి నిర్వహణ, ఆర్థిక శాఖపై సమీక్ష నిర్వహిస్తారని ప్రభుత్వ వర్గాలు తెలిపాయి.

--------------------------

రాష్ట్రంలో విద్యా వ్యవస్థను మరింత బలోపేతం చేసేలా చర్యలు తీసుకుంటున్నామని విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ తెలిపారు. నెల్లూరులో 20 కోట్ల రూపాయలతో ఆధునీకీకరించిన వి.ఆర్ మున్సిపల్ ప్రాధమికోన్నత పాఠశాలను ఆయన ఈరోజు ప్రారంభించారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ, కెజి నుంచి పిజి వరకు నాణ్యమైన విద్యను అందించేలా చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. పాఠశాల పని తీరుపై ఈ నెల 10 వ తేదీన ఉపాధ్యాయులు-తల్లిదండ్రుల సమావేశాన్ని ఏర్పాటు చేశామని మంత్రి తెలుపుతూ,......

వాయిస్ 30 సెకన్లు

--------------------------

నెల్లూరులోని బారాషహీద్ దర్గా స్వర్ణాల చెరువు వద్ద రొట్టెల పండుగ కొనసాగుతోంది. వివిధ ప్రాంతాల

నుంచి భక్తులు తరలివస్తున్నారు. దర్గాను సందర్శించిన అనంతరం తమ కోరికలు నెరవేరలని కోరుతూ రొట్టెలను పంచుకుంటున్నారు. ఈ ఉదయం నుంచి భక్తులు అధిక సంఖ్యలో తరలి వస్తుండడంతో ఎలాంటి అసౌకర్యం కలగకుండా పోలీసులు చర్యలు తీసుకుంటున్నారు. కాగా రాష్ట్ర మంత్రులు నారా లోకేష్, ఎన్.ఎం డి.ఫరూక్, డాక్టర్ పొంగూరు నారాయణ, ఆనం రామనారాయణ రెడ్డి ఈ సాయంత్రం రొట్టెల పండుగలో పాల్గొంటారు.

---------------------------

ప్రజా సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమని ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ అన్నారు. రక్షిత మంచినీటి పథకంలో భాగంగా అనంతపురం జిల్లా ఉరవకొండ మండలంలో ఏర్పాటు చేసిన మూడు మంచి నీటి మోటర్లను ఆయన ఈరోజు ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, జలజీవన్ మిషన్ కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వం గ్రామాల్లో ఇంటింటికీ కుళాయి సౌకర్యాన్ని ఏర్పాటు చేస్తోందనిచెప్పారు. ప్రజల తాగునీటి అవసరాలతో పాటుగా, రోజువారి సాధారణ అవసరాలకు కావలసిన నీటిని అందించేందుకు చర్యలు తీస్కుంటున్నామని తెలిపారు.

---------------------------

రాష్ట్రంలో మహిళల సంక్షేమానికి ప్రభుత్వం ప్రాధాన్యతనిస్తోందని విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవి కుమార్ తెలిపారు. కృష్ణాజిల్లా గన్నవరంలో ఈరోజు నిర్వహించిన సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో స్థానిక శాసనసభ్యులు యార్లగడ్డ వెంకటరావుతో కలిసి ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఇంటింటికి తిరుగుతూ ప్రజల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ, ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నేరవేర్చేందుకు చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. అర్హులైన వారందరికీ ఇళ్ల పట్టాలను పంపిణీ చేస్తామని మంత్రి తెలుపుతూ...,

వాయిస్ 26 సెకన్లు

---------------------------

తిరుమల శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని తమిళనాడు గవర్నర్ ఆర్.ఎన్ రవి కుటుంబ సభ్యులతో కలిసి ఈరోజు దర్శించుకున్నారు. స్వామివారి దర్శనం అనంతరం ఆలయ రంగనాయక మండపంలో వేద పండితులు వేద ఆశీర్వచనం అందించగా అధికారులు స్వామి వారి శేష వస్త్రం, తీర్థప్రసాదాలు అందచేశారు.

---------------------------

అంతర్జాతీయ క్రీడాకారులను తయారు చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తోందని రాష్ట్ర క్రీడా ప్రాధికార సంస్థ – శాప్ ఛైర్మన్ ఏ.రవినాయుడు అన్నారు. ఉత్తర అమెరికాలో నిర్వహించిన నాట్స్ వేడుకల్లో ఈ రోజు ఆయన పాల్గొని మాట్లాడారు. క్రీడాకారులకు రాత పరీక్ష లేకుండా 3 శాతం రిజర్వేషన్‌తో ఉద్యోగావకాశాలు కల్పిస్తున్నట్లు చెప్పారు. ప్రభుత్వం చేపట్టిన పీ4 విధానం ద్వారా క్రీడాకారుల అభివృద్ధికి సహకరించాలని కోరారు.

---------------------------

అనంతపురం జిల్లా వ్యాప్తంగా ఈ నెల 10వ తేదీన నిర్వహించే ఉపాధ్యాయులు–తల్లిదండ్రుల సమావేశానికి అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని జిల్లా కలెక్టర్ డాక్టర్ వి.వినోద్ కుమార్ తెలిపారు.జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఈ రోజు ఆయన మాట్లాడుతూ, జిల్లాలోని సుమారు 2 వేల 5 వందల 11 ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో ఈ

కార్యక్రమం జరిగేలా చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఏక్ పేడ్ మా కే నామ్ కార్యక్రమం ప్రాముఖ్యతను విద్యార్థులకు, తల్లిదండ్రులకు వివరించనున్నామని తెలుపుతూ.....

వాయిస్ 25 సెకన్లు

---------------------------

గోదావరి పరివాహక ప్రాంతాల్లో కురుస్తున్న వర్షాలతో గోదావరిలో వరద ప్రవాహం పెరుగుతోంది. అల్లూరి సీతారామరాజు జిల్లా కూనవరం శబరి గోదావరి సంగమం వద్ద క్రమంగా వరద నీరు చేరుతోంది. ఈ నేపథ్యంలో నిర్వాసితులను సురక్షిత ప్రాంతాలకు తరలించాలని జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్ అధికారులను ఆదేశించారు. మరో వైపు పోలవరం ప్రాజెక్టు కాఫర్ డ్యాం వద్ద భారీగా వరద నీరు చేరుతుండటంతో గండి పోచమ్మ ఆలయానికి వరద ప్రవాహం పెరిగితోంది. దీంతో భక్తుల రాకను ఆలయ అధికారులు నిషేదించారు.

---------------------------

ఎగువన కురుస్తున్న వర్షాలతో నంద్యాల జిల్లా శ్రీశైలం ప్రాజెక్టు వద్ద వరద ఉధృతి క్రమంగా పెరుగుతోంది. శ్రీశైలం జలాశయం వద్ద ప్రస్తుత ఇన్ ఫ్లో లక్ష 98వేల 5వందల 50 క్యూసెక్కులు కాగా, ఔట్‌ఫ్లో 59,239 క్యూసెక్కులుగా ఉంది. కుడి, ఎడమ గట్టు విద్యుత్ కేంద్రాల నుంచి విద్యుత్ ఉత్పత్తి చేస్తున్నారు. శ్రీశైలం ప్రాజెక్టు పూర్తి స్థాయి నీటి మట్టం 885 అడుగులు కాగా.. ప్రస్తుత నీటిమట్టం 880.40 అడుగులుగా ఉంది.

---------------------------

తోతాపురి మామిడికి కిలోకు 12 రూపాయల చొప్పున ధర చెల్లిస్తున్నామని ఉద్యానశాఖ సంచాలకులు శ్రీనివాసులు తెలిపారు. రాష్ట వ్యాప్తంగా ఇప్పటి వరకు 3లక్షల 8 వేల టన్నుల మేర సేకరించామని ఒక ప్రకటనలో వెల్లడించారు. ఇతర రాష్ట్రాలతో పోలిస్తే ఆంధ్రప్రదేశ్‌లో ఎటువంటి పరిమితి లేకుండా ఈ-పంట ఆప్ ఆధారంగా కొనుగోలు చేస్తున్నామని వివరించారు. మామిడి పంట కొనుగోలుపై కలెక్టర్ కార్యాలయాలలో కంట్రోల్ రూంలు ఏర్పాటు చేసి పర్యవేక్షిస్తున్నామని పేర్కొన్నారు. రైతుల వద్ద ఉన్న పంట మొత్తం కొనుగోలు చేస్తామని.. ఆగస్టు వరకు సేకరణ కొనసాగుతుందని వివరించారు.

---------------------------

దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు ఈ రోజు నష్టాలలో కోన సాగుతున్నాయి. మధ్యాహ్నం ఒంటిగంట సమయానికి సెన్సెక్స్ 93 పాయింట్ల నష్టంతో 83 వేల 339 వద్ద ట్రేడవుతుండగా, నిఫ్టీ 30 పాయింట్ల నష్టంతో 25 వేల 430 వద్ద ట్రేడవుతోంది.

---------------------------

రాష్ట్రంలోని ప్రస్తుత వాతావరణ పరిస్థితి గురించి అమరావతిలోని భారత వాతావరణ కేంద్రం అధికారి ఎమ్. వెంకటరావు కొద్ది సేపటి క్రితం ఆకాశవాణి ప్రాంతీయ వార్తా విభాగానికి వివరిస్తూ..

వాయిస్...20 సెకన్లు

---------------------------

న్యాయస్థానాల్లో కేసులను పరిష్కరించడానికి కృషి చేయాలని చిత్తూరు జిల్లా ప్రధాన న్యాయమూర్తి అరుణ సారిక సూచించారు. చిత్తూరు జిల్లా న్యాయ స్థానంలో నిన్న ఉమ్మడి చిత్తూరు జిల్లా న్యాయమూర్తుల సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, గత మార్చి నెల వరకు అపరిష్కృత కేసులు 95 వేల 6 వందల 75 ఉండగా కొత్తగా సుమారు 9వేల 6వందల కేసుల వరకు నమోదయ్యాయని చెప్పారు.

======================